# ఏఐసీటీఈ గుర్తింపుపై వివరణ

గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం)ను విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం (యూజీసీ) 1956 చట్టంలోని 3వ సెక్షన్ కింద, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్‌డీ) నోటిఫికేషన్ నెం.F.9-37/2006-U.3 (A) తేదీ 13-8-2007 ద్వారా డీమ్డ్ విశ్వవిద్యాలయంగా ప్రకటించారు.

ఆ తరువాత యూజీసీ, ఏఐసీటీఈ నియమించిన కమిటీ సిఫారసు మేరకు ఎంహెచ్ఆర్‌డీ లేఖ సంఖ్య: F.10-10/2008-U 3(A) తేదీ 18-12-2008 ద్వారా గీతం హైదరాబాద్ ప్రాంగణాన్ని 2009లో ప్రారంభించారు.

విద్యా ప్రమాణాలను అంచనా వేసే చట్టబద్ధ సంస్థ నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి 2017లో ఏ+ గ్రేడ్ ఇచ్చింది. ఏప్రిల్ 2018లో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్‌డీ), విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం (యూజీసీ) నుంచి కేటగిరీ '1' విశ్వవిద్యాలయంగా గ్రేడెడ్ అటానమీ పొందిన దేశంలోని 60 ఉన్నత విద్యా సంస్థలలో గీతం ఒకటి.

గీతం ప్రమాణాలను గుర్తిస్తూ వివిధ నియంత్రణా సంస్థలు గత పదేళ్ళలో పలుమార్లు ప్రశంసించాయి. అటువంటి విద్యా సంస్థపై ఏఐసీటీఈ గుర్తింపు విషయంలో కొందరు వ్యక్తులు గీతం ప్రతిష్ఠను మసకబార్చేలా తప్పుడు భాష్యాలు చెబుతున్నారనిపిస్తోంది. దురదృష్టవశాత్తు, ఈ భాష్యం కొందరు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేయడంతో పాటు నిరాశకు లోనుచేసే అవకాశం లేకపోదు. దానిని నివారించడానికి ఏఐసీటీఈ ఆమోదం విషయంలోని నిజానిజాలను తెలియజేయడానికి ఈ సందేశాన్ని విడుదల చేస్తున్నాము.

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పేర్కొన్న (ఇండియా గెజిట్ నెం.54, తేది 12-2-2018) ప్రకారం, కేటగిరీ-1 విశ్వవిద్యాలయం యూజీసీ పరిధిలో ఉన్నప్పటికీ కొత్త కోర్సుల ప్రారంభం, ఆఫ్ క్యాంపస్‌లు నెలకొల్పడం, నైపుణ్యాభివృద్ధి కోర్సులు, పరిశోధనా పార్కులు, ఇతర విద్యా సంబంధిత కార్యకలాపాలు చేపట్టేందుకు గీతమ్‌కు స్వేచ్ఛ ఇచ్చారు.

ఈ నేపథ్యంలో ఏఐసీటీసీ నుంచి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి (F. No. AICTE /AB/Deemed Univ./2018-19/02) ఒక వర్తమానం అందింది. అప్పటికే కేటగిరీ-1 విశ్వవిద్యాలయంగా ఉన్న గీతమ్‌కు గుర్తింపును మంజూరు చేస్తామని, గీతం నిర్వహిస్తున్న కోర్సుల వివరాలు తెలియజేయమని ఆ లేఖలో కోరారు.

గ్రేడ్ '1' ద్వారా సంక్రమించిన స్వయంప్రతిపత్తికి ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. ఈ విషయమై స్పష్టత కోసం ప్రయత్నిస్తున్నాము.

ప్రస్తుత ఏఐసీటీఈ, యూజీసీల అంశం కేవలం 2018-19 విద్యా సంవత్సర ప్రవేశానికి సంబంధించినది మాత్రమేనని స్పష్టీకరిస్తున్నాం. ఇప్పటికే పట్టభద్రులైన వారికి లేదా 2017-18 విద్యా సంవత్సరం వరకు ప్రవేశం పొందిన విద్యార్థులకు ఎటువంటి సంబంధం లేదు.

ఈ ఏడాది వరకు గీతమ్‌లో విజయవంతంగా చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులు పలువురు ఇతర దేశాలతో పాటు జాతీయస్థాయిలో పేరొందిన ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ విద్యాసంస్థలు ఐఐఎం, నిక్‌మర్ (NICMAR) వంటి వాటిలో ఉన్నతాభ్యాసం, పరిశోధనలు చేస్తున్న విషయం విదితమే. ఎంహెచ్‌ఆర్ విస్తృత లేఖ F.10-10/2008-U 3(A) తేదీ 18-12-2008 ద్వారా 2017-18 వరకు ప్రవేశం పొందిన అన్ని బ్యాచ్‌లు ఏఐసీటీఈ సభ్యులతో కూడిన యూజీసీ కమిటీ ఆమోదం పొందాయి.

యూజీసీ, ఎంహెచ్‌ఆర్‌డీ నిబంధనలకు లోబడి పనిచేస్తున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన విద్యార్థుల ప్రయోజనాలు, వారి కెరీర్‌ను కాపాడడం మా విద్యుక్త ధర్మం.

వివిధ నియంత్రణ సంస్థలు పేర్కొన్న దానికంటే మెరుగైన ప్రమాణాలనే పాటిస్తుందన్న విషయాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.